కర్నూలు | నంద్యాల
వార్త
24 ఫిబ్రవరి , 2025 సోమవారం పేజీలు 4

## రాష్ట్ర ప్రభుత్వం తరుపున.. పట్టువస్త్రాల సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి23, ప్రభాతవార్త**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని ఏపి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆదివారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. సమర్పణలో ఏపి దేవదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, నంద్యాల జిల్లా కలేక్టర్ రాజకుమారి గణియా, జేసి విష్ణుచరణ్ ఈ పట్టువస్త్రాలను ఇవ్వడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, దేవస్థానం అధికారులు, అర్చక స్వాములు, వేదపండితులు, దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం మేళాతాళా లతో ఆలయ ప్రవేశం చేసి సంప్రదాయ బద్దంగా స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. కాగా ఎంతో చారిత్రక ప్రసిద్ది పొందిన శ్రీశైలక్షేత్రంలో ఎందరో చక్రవర్తులు, రాజులు, రాజకుటుంబీకులు మొదలైన వారు ఆయా ఉత్సవ సందర్బా లలో శ్రీస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించేవారని ప్రతీతి. ఈ సంప్రదాయాన్ని అనుసరించే రాష్ట్ర ప్రభుత్వం ఏటా మహాశివరాత్రి మరియు దసరా మహోత్సవాలలోనూ శ్రీస్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అనవాయితీగా సమర్పిస్తోంది. కాగా అంతకు ముందు శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఇంద్రకీలాద్రి, విజయవాడ తరుపున రాష్ట్ర దేవదాయశాఖ కమీషనర్ మరియు శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కార్యనిర్వహాణాదికారి కె.రామ చంద్రమోహన్ కూడా పట్టువస్త్రాలను సమర్పించారు.

## చెంచుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ




**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి23, ప్రభాతవార్త**
ఆదిమజాతి చెంచు గిరిజనుల అబివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని శ్రీశైలం నియేజకవర్గం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి స్పష్టం చేసారు. నందా ్యల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం, శ్రీశైలం మండలం, సుండిపెంట ఐటిడిఏ యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఆదివారంనాడు నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజకుమారి గనియా, జేసి విష్ణుచరణ్‌లతో కలసి సమావేశం నిర్వహించారు. ముందుగా ,కలేక్టర్‌కు ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి కి, జాయింటు కలేక్టర్‌కు యూత్ ట్రైనింగ్ సెంటర్‌వద్ద చెంచులు పూలతో ఘనస్వాగతం పలికారు. తదుపరి ,కలేక్టర్ ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేసారు. సభ వేదికపై అశీనులైన అతిధులకు చెంచులు గిరిజన నృత్యం చేసి అబ్బురపరిచారు. ఈ సమావేశంను శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆధికారి వెంకటశివప్రసాద్ ఆధ్యక్షత వహించారు. అనంతరం ఏమ్మేల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చెంచుల అబివృద్ధికి పునాది వేసిన ఘనత స్వర్గియ నందమూరి తారకరామారావు అని గుర్తుచేసారు. అదే విధంగా చెంచు కుటుంబాలతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పారు. చెంచులు అన్నిరంగాల్లో అబివృద్ది పొందాలని నాగరికత వైపు మొగ్గు చూపాలని అన్నారు. చెంచుల అబివృద్ధి కొరకు ఐటిడిఏ కార్యలయం అధికారులు నిరంతరం పనిచేస్తారని తెలిపారు. పరిస్కరించబడని సమస్యలు ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకోని వస్తే వీలైనంత త్వరితగతిన పరిస్కారం చేసే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలల్లో బాగస్వాములు కావాలని చెంచులను కోరారు. అదే విధంగా నంద్యాల జిల్లా కలేక్టర్ మాట్లాడుతూ శ్రీశైలం ఐటిడిఏ పరిదిలోని 30 మంది చెంచు గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు శిక్షణ ఇచ్చి వారికి మిషన్లు పంపిణి చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల కోరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపేడుతున్నట్లు వాటిని సక్రమంగా వినియేగించుకోవాని అన్నారు. ఈక్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్రింద పౌష్టిక ఆహారం కిట్లు, కుట్టు మిషన్లు, ఆహర దాన్యాలు నిల్వ చేసుకోనే డబ్బాలు, ఆర్ఓఎఫ్ఆర్ వ్యవసాయ భూమి పట్టాలు వంటి వాటిని ఏమ్మేల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, కలేక్టర్ రాజకుమారి గనియా, జేసి విష్ణుచరణ్‌ల సంయుక్తంగా వారి చేతులమీదుగా చెంచులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియేజకవర్గం ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి, స్థానిక కూటమి నాయకులు, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.



## లింకు నొక్కారో.. ఖాతా ఖాళీ..!



- ఖాతాల్లో మాయమవుతున్న నగదు
- రోజురోజుకు పెరుగుతున్న సైబర్ బాధితుల సంఖ్య
- బ్యాంకులు, పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- ఎక్కువగా మోసపోతున్నది అక్షరాస్యులే....



**గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోజురోజుకు సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోంది. గుర్తు తెలియని నంబర్ల నుంచి కాల్‌చేసి మీకు బహుమతులు వచ్చాయని, మీ నంబర్‌కు కారు బహుమానం వచ్చిందని, మీ బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు ఇవ్వాలని అని అడిగిన వెంటనే కొంతమంది సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు ఇచ్చి మోసపోతున్నారు. సెల్‌ఫోన్‌లో సైబర్ నేరగాళ్లు పంపించిన లింకు నొక్కిన వెంటనే ఖాతాలు ఖాళీ అవుతున్నాయి. పోలీసులు సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్నా ప్రజలు మాత్రం సైబర్ నేరాల బారిన పడుతున్నారు. వివరాల్లోకి వెళితే...**

**హాలహర్వి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:**
మండలంలోని గూళ్యం గ్రామంలో ఇటీవల పొదుపు సంఘం సభ్యురాలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బు పోగొట్టుకుంది. గుర్తు తెలియని నంబర్ల ద్వారా ఫోన్ చేసి మీకు రూ.2 లక్షల బహుమతులు వచ్చాయని బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు ఇవ్వాలని అడిగిన వెంటనే ఆమె బ్యాంకు ఖాతా నంబర్, ఆధార్ కార్డు నంబర్ చెప్పింది. వెంటనే ఆమె ఖాతాలో ఉన్న రూ.30 వేలు సైబర్‌నేరగాళ్లు కాజేశారు. బాధితురాలు వెంటనే హాలహర్వి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇలా ఎంతోమంది మండలంలోని ప్రజలు సైబర్‌నేరాలకు మోసపోయి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. మూడు నెలల కాలంలో మండలంలో దాదాపు 30 మందికి పైగా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకుని బాధితులుగా మిగిలిపోయారు. సైబర్ మాయగాళ్ల ఉచ్చులో పడ్డారంటే వారు ఎంతో చాకచక్యంగా మోసం చేస్తారో తెలుస్తోంది. పలు విధాలుగా సైబర్ నేరాలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త విధానాన్ని ఎంచుకున్నారు. ఫోన్ నంబర్‌లకు లింకు పంపి ఆ లింకు క్లిక్ చేయగానే ఖాతాల్లో నగదు మాయం చేయడం ఓ రకమైతే వీడియో కాల్ చేస్తూ దోపిడీకి పాల్పడడం మరో మోసమని బాధితులు వాపోతున్నారు. ఏదేమైనా సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కరోనా వైరస్ కంటే సైబర్‌నేరాలు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు, పోలీసులు చెబుతున్నారు. ప్రతిరోజూ పోలీసులు గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి- చంద్ర, హాలహర్వి ఎస్ఐ
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వ్యక్తిగత ఖాతాల నుంచి ఉన్నపలంగా నగదు ఖాళీ అవుతున్నాయని ఇటీవల కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దు. కొత్తగా సెల్‌ఫోన్‌లో తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవద్దు. బ్యాంకు ఖాతా వివరాలను యాప్‌లలో ఎక్కడా నమోదు చేయవద్దు. గుర్తు తెలియని వ్యక్తులు వీడియో కాల్ చేస్తే స్పందించరాదు. ఎవరైనా సైబర్ నేరాలబారిన పడి మోసపోతే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

## గవర్నర్ శ్రీశైలపర్యటన ఏర్పాట్లను సిద్దం చేయండి

**- అధికారయంత్రాంగాన్ని ఆదేశించిన జిల్లా కలెక్టరు రాజకుమారిగణియా**





**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి**
ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ ఈనెల 24,25తేదీల్లో శ్రీశైలంనకు వస్తుండటంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని నంద్యాల జిల్లా కలెక్టరు జి.రాజ కుమారి అధికారయంత్రాంగాన్ని ఆదేశించారు. శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వాములను దర్శించేందుకు గవర్నర్ వస్తున్న నేపథ్యంలో అధికారులతో కలిసి ఆదివారం కలెక్టర్ శ్రీశైలంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా సున్నిపెంటహెలిప్యాడ్‌ను కలెక్టరు అధికారయంత్రాంగంతో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ సున్నిపెంటహెలిప్యాడ్ చుటూ ్ట బ్యారీకేడ్లు ఏర్పాటుచేయడంతో పాటు నీటిని స్ప్రింక్లింగ్ చేయాలని ఆర్అండ్‌బి, అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. కాన్వాయి వెంట కండిషన్‌లో ఉన్న వాహనాలను ఏర్పాటుచేయాలని రవాణా అధికారులను ఆదేశించారు. భ్రమరాంబ అతిథిగృహంలో ప్రొటోకాల్ ప్రకారం గవర్నర్‌కు వసతి, అల్పాహారం, తేనీరు, భోజనం తదితర ఏర్పాట్లను చేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారికి సూచించారు. కాన్వాయ్ వెంట దేవస్థానపరిధిలో అగ్నిమాపక వాహనాలు సిబ్బందితో సహ సిద్దంగా ఉంచుకోవాలని అగ్నిమాపకశాఖ వారిని ఆదేశించారు. హెలిప్యాడ్ సమీపంలో మెడికల్ క్యాంపు, అంబులెన్సు, కార్డియాలజిస్టుతో పాటు నైపుణ్యం గల వైద్యులను అందుబాటులో ఉంచాలని డిఎంఅండ్ హెచ్‌ఓ, డిసిహెచ్‌ఎస్. నంద్యాల సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. గవర్నర్ పర్యటించే ప్రాంతాల్లో పారిశుద్ధ్యలోపం లేకుండ చూడాలని డిపిఓను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండ నిరంతర సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ వారిని ఆదేశించారు. ఆహారపదార్థాలలో కలుషితం లేకుండ పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ఫుడ్‌సేఫ్టీ అధికారులను ఆదేశించారు. భ్రమరాంబ మల్లికార్జున స్వాముల దర్శనాలను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ఏర్పాటుచేయాలని కలెక్టరు దేవస్థానం ఇఓను ఆదేశించారు.



## రావణ వాహనంపై.. ఆధిదంపతులు విహారం





**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి23, ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. మహాశివరాత్రిని పురస్కరించుకోని నవహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహించబడుతున్న బ్రహ్మోత్సవాలు ఐదవరోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాలయందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్టానాలు, నిత్యహోవాలు, రుద్రహోమం, చండీహమం, కార ్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు హోమాలు జరిపించబడ్డాయి.

**రావణవాహనసేవ:** ఈ బ్రహ్మోత్సవాలల్లో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఆదివారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు రావణవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారం మండపంలో రావణవాహనంపై వేంచెబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామొత్సవం జరిగింది. గ్రామోత్సవంలో నాధస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్యనృత్యం, ముంభాయ్ డోల్ ధిష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కవిత, జాంజ్‌పథక్(కర్ణాటకడోలు) కాళికానృత్యం, జానపద పగటి వేషాలు, నంది కోలుసేవ, గొరవనృత్యం, బుట్టబోమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమురకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామోత్సవంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి అజాద్, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు, అర్చక స్వాములు, వేదపండింతులు, అదికారులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## నో.. ఫైర్ లైన్స్..!

- అధికారుల మధ్య విభేదాలు?
- దీర్ఘకాలిక సెలవులో అటవీ శాఖ అధికారి
- ప్రేమికులకు అడ్డాగా రోళ్లపాడు సెంచరీ
- అనుమతి లేకున్నా తిరుగుతున్న వాహనాలు..

**నో ఫైర్ లైన్స్, వేసవి మొదలైంది కానీ ఇప్పటివరకు రోల్లపాడు కేంద్రంలో అగ్ని ప్రమాద నిరోధక చర్యలను అటవీశాఖ అధికారులు చేపట్టలేదు, దీనికి కారణం అటవీశాఖ అధికారుల మధ్య విభేదాల, సమన్వయ లోపమా లేదా నిధుల కొరతను మరి ఏ కారణంతో ఎంతో ముఖ్యమైన పని చేపట్టకపోవడం విమర్శలకు దారితీస్తుంది. మరోవైపు సాంచురీ పరిసర ప్రాంతాలు ప్రేమికులకు అడ్డాగా మారింది. మరి పై సమస్యలకు కారణాలు ఏంటి.**





**మిడుతూరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
మిడుతూరు మండలం రోల్లపాడు గ్రామం ప్రపంచం చిత్రపటంలో స్థానం సంపాదించడానికి కారణం ది గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ బట్టమేక పక్షి, ఈ పక్షి ఈ ప్రాంతాన్ని ఆకర్షించడం కారణం ఏపుగా పెరిగిన ఎండు గడ్డి. దీంతో ఈ ప్రాంతాన్ని బట్ట మేక పచ్చి ఆవాసంగా ఏర్పాటు చేసుకుంది. ఎందుకంటే 928 ఎకరాల విస్తీర్ణంలో రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం విస్తరించి ఉంది. అదేవిధంగా ఈ కేంద్ర పరిధిలో ఎండు గడ్డి విపరీతంగా ఉండడంతో మిడుతలు ఆ గడ్డిలో ఎక్కువ నివాసం ఉంటాయి. కనుక బట్టే మేకపక్షులకు ఇష్టమైన ఆహారం మిడతలు. కనుక ఈ గడ్డికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే ప్రతి ఏడాది వేసవి కాలానికి ముందు జనవరి నెలలో ఫైర్ లైన్స్ అంటే గడ్డి సరిహద్దులలో, గడ్డి మధ్యలో నిలువు అడ్డం కొన్ని మీటర్ల మేరకు మనుషులను పెట్టి జాగ్రత్తగా గడ్డికి నిప్పు అంటించి , కొంత గడ్డి కాలాక మంటలను ఆర్పి వేస్తారు. ఇదంతా ఎందుకంటే వేసవిలో ఏవైనా అగ్ని ప్రమాదాలు జరిగిన సెంచరీ మొత్తం అగ్ని ప్రమాదానికి గురి కాకుండా ఉండేందుకు ఇటువంటి చర్యలను అటవీశాఖ అధికారులు ప్రతి ఏడాది చేపడతారు. కానీ ఏడాది ఫైర్ లైన్స్ కార్యక్రమం చేపట్టకపోవడం శోచనీయం. ఎందుకంటే కేంద్ర పరిధిలో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే వాటినదుపు చేసే పరిస్థితి ఉండదు. ఎందుకంటే ఫైర్ లైన్స్ లేకపోవడం వల్ల గడ్డి మొత్తం అగ్నికి ఆహుతై పోతుంది. ఇదే జరిగితే శరవేగంగా పోయే అగ్నిని అదుపు చేసే అవకాశాలు చాలా తక్కువ. అంతా ఎండు గడ్డి కావడంతో వేగంగా మొత్తం గడ్డి అంటుకోవడం, అంతేకాకుండా ఈ ప్రమాదం జరిగితే కేంద్ర పరిధిలోని పక్షులు, వన్యప్రాణులు చెల్లా చెదిరిపోవడం, లేదా మంటల్లో ప్రాణాలు విడవడం వంటి దురదృష్ట సంఘటనలు జరిగిన ఆశ్చర్యం లేదు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయ లోపం, కారణమని సమాచారం. కానీ ఇలాంటి చర్యల వల్ల ఎంతో ప్రాధాన్యత ఉన్న రోల్లపాడు కేంద్రం కనుమరుగు దశలో అడుగు వేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే రోళ్ళపాడు కేంద్ర పరిధిలో ప్రేమికుల సంచారం అధికమైందని తెలుస్తోంది. గతంలో కేంద్ర పరిధిలో ఎవరైనా సంచరించాలంటే స్థానిక అటవీ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాల్సిందే. లేదంటే రోలపాడు కేంద్ర పరిధిలో సంచరించడం నిషేధం. అంతేకాకుండా రోల్లపాడు కేంద్రంలో అధికారుల కొరత కూడా ఉంది. డిఆర్ఓ దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లడం, గార్డు లేకపోవడం వల్ల రోల్లపాడు కేంద్రం ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాకుండా రోళ్ళపాడు నుండి కేంద్ర పరిధిలో పడి వాహనాలు అధికంగా పారుమంచాలకు తరలి వెళుతున్నాయని దీంతో ఆ వాహనాలు తిరిగే సమయంలో వెలుపడే దుమ్ము , ధూళి, సాం చరీ మొత్తం కమ్ముకొని పక్షులకు, జంతువులకు ప్రమాదకరంగా, ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే దాదాపు నాలుగు ,ఐదు సంవత్సరాలుగా బట్ట మేక పక్షి రోళ్ళపాడు కేంద్ర పరిధిలో సంచరించడం లేదని తెలుసు. ఇక భవిష్యత్తులో పక్షి కోసం ఎదురుచూసిన ఫలితం లేదని అందరూ అనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బట్ట మేక పక్షిని ఆకర్షించే చర్యలు కాకుండా, రోల్లపాడు కేంద్రానికి నష్టం కలిగించే చర్యలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, రోల్లపాడు పూర్వవైభావాన్ని తీసుకునే చర్యలను అటవీ శాఖ అధికారులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## భక్తుల ఏర్పాట్లును పరిశీలించిన సర్వోన్నతాధికారి



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి23, ప్రభాతవార్త**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలంలో భక్తులకు చేసిన ఏర్పాట్లపై నంద్యాల జిల్లా కలేక్టర్ రాజకుమారి గణియా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హఠకేశ్వరం, కైలాసద్వారం, కమాండ్ కంట్రోల్‌రూమ్, పారిశుద్యం, 30పడకల ఆసుపత్రి, మెడికల్ వైద్యశిబిరాలు, తదితర ఏర్పాట్లను జెసి విష్ణుచరణ్‌తో కలసి పరిశీలించారు. పాదయాత్ర ద్వారా వస్తున్న భక్తులను స్వయానా సౌకర్యాల వివరాలు అడిగితెలుసుకున్నారు. అదే విదంగా 30 పడకల ఆసుపత్రిని పరిశీలించి అక్కడి రోగులతో మాట్లాడారు. 11 జోన్లుగా విభజించిన శ్రీశైలక్షేత్రం అంతటా పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు.

## శ్రీశైలంలో 2500 మంది పోలిస్ బందోబస్తు



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి23, ప్రభాతవార్త**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీశైలంలో జరుగుతున్న నేపధ్యాంలో 2500 మంది పోలిసులతో బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆదివారంనాడు నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పి విక్రాంత్ పాటిల్ స్పష్టం చేసారు. ఈ సందర్బంగా బ్రహ్మోత్సవాల విధులకు హజరైన పోలిసు అధికారులతో, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. క్షేత్రంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విధులను నిర్వర్తించాలని కోరారు. ట్రాపిక్‌ను రద్ది లేకుండా చూసేందుకు 20 బ్లూకోల్ట్స్ మోటర సైకిల్ ్స, 8 రక్షక్ వెహిలిసిల్ ్స, 1000 సిసి కేమేరాస్ మరియు 6డ్రోన్స్‌తో నిఘాతో పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి యుగంధర్‌బాబు, మనోజ్‌హెగ్డే ఐపిఎస్, ఎఆర్ అడిషనల్ ఎస్పి చంద్రబాబు, ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్, ఇన్స్‌పేక్టర్ మొహన్‌రెడ్డి, శ్రీశైలం సిఐ జి.ప్రసాదరావులు పాల్గోన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వేళాయే..

**- దక్షిణకాశీగా విరాజిల్లుతున్న దుర్గా భోగేశ్వర క్షేత్రం**
**- శివరాత్రి ఉత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు**
**- భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల సౌకర్యాలు - ఆలయ ఈవో రామానుజన్**



**గడివేముల, ఫిబ్రవరి23, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో గల దక్షిణకాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా భోగేశ్వరక్షేత్రం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతుంది. కాశీ క్షేత్రంలో తప్పా కాలబభరవుడు మరెక్కడా లేకపోవడంతో దుర్గా భోగేశ్వర క్షేత్రంలో కాలభైరవుడు ఉండడంతో ఈ క్షేత్రానికి దక్షినకాశీగా పేరు వచ్చింది. దుర్గా సమేత భోగేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**- ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు జరగనున్నట్లు ఆలయ ఈవో ఎల్.రామానుజన్ తెలిపారు. ఇందులో భాగంగా తొలి రోజు ఈనెల 25వ తేదీన గడిగరేవల గ్రామంలో ఉత్సవమూర్తులకు వరప్రయాణం, 26న స్వామివారి ఆలయ ప్రవేశం, నందివాహన, పుణ్యావాచనం, ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 27న నంది వాహనోత్సవం, స్వామివార్ల తిరుమంజనము, అభిషేకార్చనలు, నైవేద్యాల సమర్పణ, తెల్లవారుజామున స్వామివారి కళ్యాణోత్సవం, 28న రథోత్సవం, మార్చి 1వ తేదీన నాకబలి, వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. అలాగే ఈ ఉత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ వారు నంద్యాల, నందికొట్కూరు డిపోల నుంచి క్షేత్రానికి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఈఓ తెలిపారు.



**- సాంస్కృతిక కార్యక్రమాలు**

ఈనెల 27, 28వ తేదీల్లో రాత్రి భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో కాశిరెడ్డి నాయన సత్రంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టనున్నారు. పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను నేర్పించాలి

**- బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లె, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని నెహ్రూ సీబీఎస్ఈ హైస్కూల్ 7వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి, విశిష్ఠ అతిథులుగా కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధినేత కె.వి.సుబ్బారెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డిలు హాజరయా ్యరు. ముందుగా వారికి నెహ్రూ విద్యా సంస్థల అధినేత కోడూరు హరినాథరెడ్డి, ప్రిన్సిపాల్ కోడూరు కమల్‌తేజారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు వేడుకలను ప్రారంభించిన అనంతరం బీసీ ఇందిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పై, చదువు పై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ మంచి దారిలో నడిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే విద్యార్థులకు విలువలతో కూడిన విద ్యను నేర్పించాలన్నారు. అదే విధంగా పిల్లలను జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని తాను నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చిందన్నారు. ముఖ ్యంగా చిన్నతనం నుండి పిల్లలకు మంచి చెడు నేర్పడం వల్ల సమాజానికి ఉపయోగపడే పౌరులుగానే కాకుండా వారి భావి జీతానికి బంగారు బాటలు వేసుకున్నవారవుతారన్నారు. నెహ్రూ స్కూల్ చుట్టు పంట పొలాల మధ్య ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో విదా ్య సంస్థలను ఏర్పాటుచేసి పిల్లలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. అలాగే కె.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలన్నారు. అదే విధంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను మొబైల్, మోటర్ సైకిళ్లకు దూరంగా ఉంచాలన్నారు. ఎంత పని ఒత్తిడిలో ఉన్న ప్రతి రోజు ఒక గంట పిల్లలతో గడపాలన్నారు. కోడూరు హరినాథరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలల్లో పిల్లలకు చదువుతోపాటు ఎన్‌సీసీ, క్రీడలు, కరాటే, సాంస్కృతిక అంశాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నమన్నారు. తమ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగా, వివిధ ప్రభుత్వరంగ సంస్థల్లో ఉదో ్యగాన్ని సాధించి ఉన్నత స్తానాల్లో స్థిరపడడం సంతోషాన్నిస్తుందన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాలతోపాటు తల్లిదండ్రుల సహకారం కూడా అవసరమన్నారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువ, మెమొంటోలతో సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస ్కృతిక, డ్యాన్స్, కార్యక్రమాలు, నాటికలు, కరాటే విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ పీఆర్‌సీ ఏదీ..

**- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన యూటీఎఫ్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నవీన్‌పాటి**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త;**

2023 జూలై 1వ తేదీ నుంచి రావాల్సిన 12 పీఆర్‌సీ జాడ ఎక్కడని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆదోనిలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నాయకులు, ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 11వ పీఆర్‌సీలో 23 శాతం ఫిట్‌మెంట్ మాత్రమే ఇచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన టీడీపీ కూటమి ప్రభుత్వం 12వ పీఆర్‌సీకి సంబంధించి ఒక్క మాటైనా మాట్లాడకపోవడం సరికాదన్నారు. ప్రతి ఐదేళ్లకొకసారి పీఆర్‌సీ కమిషన్ వేసి ద్రవ్యోల్బణం ఆధారంగా ఉద్యోగుల వేతనాలను స్థిరీకరించడం ఉద్యోగుల హక్కు అని, ఆ హక్కును ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12వ పీఆర్‌సీ చైర్మన్‌ను నియమించాలని, రిపోర్టు వచ్చేలోపు ఐఆర్ 30 శాతం ప్రకటించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సుమారు రూ.25 వేల కోట్లు బకాయిలు తక్షణణ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడి పట్ల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించేలా ప్రభుత్వ విధానాలు ఉండాలన్నారు. యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.జీవిత మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ జి.శ్రీనివాసులు, ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, వై.రామాంజనేయులు, జిల్లా అకాడమిక్ కన్వీనర్ నరసయ్యగౌడ్, కాతాల మండల ప్రధాన కార్యదర్శి ఓంకార్, యూటీఎఫ్ నాయకులు నాగలక్ష్మి, జి.కళ్యాణి, విజయలక్ష్మి, వై.నారాయణ, జి.జనార్ధన, ఎల్.కె.బసప్ప, శివకుమార్‌గౌడ్, సిద్ధప్ప, రంగన్న, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఐ క్రైస్ట్ చర్చ్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**- ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి**
**- చర్చ్ సెక్రటరీ సునీల్ రాజ్‌కుమార్ పిలుపు**

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త;** రాయలసీమ అధ్యక్ష మండల బిషప్ ది రైట్ రెవరెండ్ డా.పి.ఐజక్ వరప్రసాద్ తండ్రి నాలుగో కాన్సిగ్రేషన్ డే సందర్భంగా సీఎస్ఐ క్రైస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏడీపీ స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చ్ సెక్రటరీ సునీల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ మనం రక్తం ఇవ్వడం వల్ల ఇంకొకరి ప్రాణాన్ని కాపాడిన వారమవుతామన్నారు. మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడం ద్వారా ఇతరులకు సాయం చేసిన వారమేకాకుండా మన ఆరోగ్యం కూడా నూతన రక్తంతో మంచి ఆరోగ్యవంతులుగా ఉండగలగుతామన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది రక్తదానం చేశారు. వంద మందికి బీపీ షుగర్, అలాగే ఇతరత్రా టెస్టులు చేయడం జరిగిందన్నారు. రక్తదాన శిబిరంలో రక్తాన్ని ఇచ్చిన వారికి సీఎస్ఐ క్రైస్ట్ చర్చ్ ఫాస్టర్ విలియం సుజిత్, సెక్రటరీ సునీల్ రాజ్‌కుమార్, ట్రెజరర్ శ్రీకాంత్ చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విలియం సుజిత్, సెక్రటరీ సునీల్‌రాజ్‌కుమార్, ట్రెజరర్ శ్రీకాంత్, సంఘం పెద్దలు ఏజె ప్రసాద్, అమృత్, సౌజన్య, కుమారి, యూత్ నాయకులు సునీల్, కార్తీక్, అశోక్, మైలర్, ఆనంద్, సాగర్, ఏడీపీ సంస్థ, మెడికల్ శాఖ నుంచి సౌజన్య, అనిత పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో అందుబాటులో కుక్కకాటు టీకాలు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కుక్కకాటుకు సంబంధించిన టీకాలు అందుబాటులో ఉందని ప్రభుత్వ వైద్యుడు హరిచరణ్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కుక్కల బెడద అధికంగా మారిన నేపథ్యంలో ప్రజలు కుక్క కరిచినప్పుడు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరంలేదని కొలిమిగుండ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్కకాటు టీకాలు అందుబాటులో ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయంలో సబ్సిడీ రుణాలపై ఈనెల25న ఇంటర్వ్యూలు



**వెల్దుర్తి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** మండలంలోని బిసి,ఇబిసి,కాపు కులములకు చెందిన వారికి బ్యాంకు అనుసంధానంతో సబ్సిడీతో ఇచ్చే రుణాలకు సంబంధించి ఈనెల 25న మంగళవారం ఉదయం 10.30 నిమిషాలకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు బ్యాంకు మేనేజర్లతో కలిసి నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు.ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకర్లు(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,యూనియన్ బ్యాంక్,ఏపిజిబి వెల్దుర్తి,ఏపిజిబి గోవర్ధనగిరి,కెనరాబ్యాంకు రామళ్లకోట,కలుగోట్ల బ్రాంచ్ మేనేజర్లు ఈ ఇంటర్వ్యూలకు హాజరవుతున్నారన్నారు.జనవరి8 నుంచి ఫిబ్రవరి15వ తేది నాటికి ధరఖాస్తు చేసుకున్న వారంతా సంబంధిత పత్రాలతో హాజరు కావాలని ఆమె కోరారు.ఈ ఇంటర్వ్యూల అనంతరం లబ్దిదారులను ఎన్నుకోబడునన్నారు.

## శాంతిమెడికల్ కాలేజిలో ఘనంగా 14వ గ్రాడియేషన్ డే పోగ్రామ్







**నంద్యాల, ఫిబ్రవరి 23ప్రభాలతవార్తప్రతినిధి :** నంద్యాలపట్టణంలో శాంతిరామ్ మెడికల్‌కాలేజిలో ఘనంగాగ్రాడియేషన్ డేకార్యక్రమము నిర్వహిం చారు. ఈ గ్రాడియేషన్ కార్యక్రమము చైర్మన్ మిద్దె శాంతిరాముడు అద్యక్షతన నిర్వహించారు,.దీనికి ముఖ్య అథితిదులుగా డాక్టరు వియస్అర్ అంజనేయులు (ఫార్మర్ ప్రిన్సుపల్ అండ్ ప్రోఫెసర్అప్ అనస్తీసియాలజీ) రావడము జరిగింది. ఈసందర్బముగ చైర్మన్,మిద్దె శాంతిరాముడు, విఅర్‌యస్ ంజనేయులు మెడికల్ పూర్తి చేసుకుని పట్టా పుచ్చుకుంటున్నప విద్యార్థినీ విద్యార్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజములో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని సృష్టించి దేవుడిని ఎలా అరాదిస్తారో అలాగనే డాక్టరును దేవుడిగా కొలుస్తారని చెప్పారు. ముఖ్యంగా డాక్టరు వృత్తిలో కొనసాగుతున్న వారు కులం మతం, బందుప్రీతి పక్కన పెట్టాలని చెప్పారుఅలాగే పేదల కోసం సాద్యమైనంత వరకు పాటుపడాలని కోరారు. అలాగే వైద్య వృత్తిని స్వీకరించిన ప్రలతి ఒక్కరు గ్రామీణ ప్రాంతాల్లో పని చేయడానికి వెళ్లాని కోరారు. వైద్యనారాయణ అనే నానూడి ప్రకారము వైద్యుడంటే నారాయణడితో సమానము కావున వైద్యులు అదృష్టితో పని చేయాలని చెప్పారు.ముఖ్యంగా మానవ సేవయే మాదవ సేవ అనే నినాదంతో గ్రామీణ పేదల ప్రజలకు సేవులు అందించాలని చెప్పారు.ఈకార్యక్రమంలో డాక్టరు మాదవిలత,(కళాశాల వైస్ చైర్మన్) డాక్టరు రవిబాబు(కళాశాల మేనేజింగ్ డైరెక్టర్లు)డాక్టరు వసంత్అర్‌చవాన్(కళాశాల ప్రాన్సుపాల్)మిద్దె రఘురామ(కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు) అలాగే శాంతిరామ్ మెడికల్ అండ్ జనరల్ హ్పటల్అన్ని విబాగాల హెచ్ఓడిలు పాల్గొన్నారు.

## రిలయన్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**-విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి**



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** దేశంలో ప్రఖ్యాతిగాంచిన కార్పొరేట్ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ ఫౌండేషన్ చేస్తున్నటువంటి సామాజిక సేవలు అభినందనీయమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. స్థానిక నంద్యాలరోడ్డులో ఉన్న విజ్ఞానపీఠం అనాధ పిల్లల శిశు మందిరంలో రిలయన్స్‌ఫౌండేషన్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పిల్లలకు మేధోశక్తిని పెంపొందించే పలు రకాల కిట్లను ఆయన పిల్లలకు అందజేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగివున్న సృజనాత్మకత వెలికితీసేందుకు రిలయన్స్ ఫౌండేషన్ పంపిణి చేస్తున్నటువంటి ఈకిట్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. వ్యాపార పారిశ్రామిక రంగంలో ఎంతో ఉన్నంత శిఖరాలకు చేరుకున్న రిలయన్స్‌సంస ్థ దేశంలో ప్రతిఒక్కరు బాగుండాలి, ప్రతిఒక్కరు అభివృద్ధిచెందాలన్న ఉద్దేశంతో ఫౌండేషన్ ద్వారా చేపడుతున్నటువంటి కార్యక్రమాలు ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. మునుముందు మరిన్నిసేవా కార్యక్రమాలు రిలయన్స్‌ఫౌండేషన్ విస్తృతంగా చేపట్టాలని ఆకాంక్షిస్తు ఫౌండేషన్ సభ్యులకు కృతజ ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు వినోద్, శ్రీనివాసరావు, విహెచ్‌పి నాయకులు, మద్దిలేటి, వ్యాసరాజ్, విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ కేసు నిందితుల సామాజిక సేవ



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన యువకులకు కోర్టు జడ్జి వారం రోజులపాటు సామాజిక సేవ చేయాలంటూ తీర్పు ఇచ్చారు. దీంతో నిందితులు ఆదివారం కొలిమిగుండ్ల స్టేషన్ సమీపంలోని మసీదు వద్ద రోడ్డు ప్రమాదాల పై వాహనదారులకు అవగాహన కల్పిస్తూ సామాజిక సేవ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను వివరిస్తూ ప్లకార్డులు చేతపట్టుకుని వాహనదారులకు న్యూసెన్స్ కేసు నిందితులు సామాజిక సేవ నిర్వహించారు.

## స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**: ప్రజా అభివృద్ధికి కృషి చేసే నాయకుడు బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** ప్రజల దాహార్తినీ తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ విషయమని 7వ వార్డు టిడిపి నాయకులు నాయబ్ సయ్యద్ హాషం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఇస్తాంపేట శ్రీశైలం ప్రధాన రహదారిలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజంలో మంచి కార్యక్రమాలో ముందుండి పాల్గొన్నాలన్నారు. వేసవిలో ఎండ తీవ్రత నుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరం అయితే తప్ప బయటికి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా, 7వవార్డు టిడిపి నాయకులు పాన్.మహమ్మద్, హరియాదవ్, ఖోఖో మహెబుబ్, తైక్వాండో సామన్న, ఖాజాహుసేన్, టిడిపి నాయకులు అమ్రుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకతీతంగా సేవలు



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** కులమతాలకతీతంగా సేవ చేయడం తమ అభిమతమని మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ వారు పేర్కొన్నారు. ఈసందర ్భంగా వారు నగర శివారులోని పుల్లయ్య కళాశాల వద్ద శిబిరం ఏర్పాటు చేసుకొని శ్రీశైలం వెళ్లె భక్తులకు, శివస్వాములకు మజ్జిగను అందజేశారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ నాయకత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కులమాతాలకతీతంగా సేవా చేయాలన్నదే తమ ఉద్దేశమని వారు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మన్సూర్ అలీఖాన్, తెలుగుయువత కర్నూలు జిల్లా అధ్యక్షుడు అబ్బాస్, మహమ్మదీయ వక్ఫ్‌కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ అధ్యక్షులు ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి రబ్బాని, సభ్యులు మహబూబ్, రమీజ్ బాషా, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 24న రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్ నగదు జమ

**వెలుగోడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం కిసాన్ పథకం నిధులు ఈనెల 24న రైతు ఖాతాలో డబ్బులు జమకానున్నాయని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలో 5770 మంది రైతులకు 115 లక్షల రూపాయలు ప్రధానమంత్రి కిసాన్ సమ ్మన్ నిధి 19వ విడత నిధులు అధార్ అనుసంధానం ద్వారా రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వ్యవసాయ భూమి కలిగిన ప్రతిరైతు రిజిస్ట్రేషన్ చేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల సబ్సిడిలు పొందగలరని రైతులను ఏవో కోరారు. రైతులు అధార్, 1బి తీసుకొని సంబంధిత రైతు సేవా కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## అక్రమ విద్యుత్‌ను వాడకము నిరూపించక పోతో నీ సర్పంచు పదవికి రాజీనామా చేస్తావా

**- తెలుగు దేశం నాయకులు దనుంజయ్‌యాదవ్**



**కోవెలకుంట్ల, పిబ్రవరి 23,ప్రభాతవార్త :** వెలగటూరు గ్రామంలో గ్రామ పంచాయితీకి సంబందించిన ట్రాన్సుఫార్మ నుండి అక్రమంగా ఉచిత విద్యుత్‌ను తాను వాడటం నిరూపించలేక పోతే నీ సర్పంచు పదవికి రాజీనామా చేస్తావా అంటు వైసిపి పార్టికి చెందిన సర్పంచు యల్‌విసుదాకరరెడ్డికి తెలుగు దేశం పార్టి సీనియర్ నాయకులు దనుంజయ్‌యాదవ్ సవాల్ విసిరారు. అదివారము కోవెలకుంట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశములో అయన మాట్లాడుతూ మండల పరిదిలోనివెలగటూరు గ్రామంలో ఉన్న పంచాయితీకి సంబందించిన ట్రాన్సుఫార్మర్ నుండి తాను అక్రమంగా విద్యుత్‌ను వాడుతున్నానని మండల సభలో వైసిపి సర్పంచు యల్‌వి సుదాకరెడ్డి చెప్పాడము చాలా సిగ్గు చేటన్నారు. తాను అలా వాడుకుంటున్నానని గతంలో ఎన్నో సార్లు పిర్యాదు చేశావు, అలాగే విద్యుత్ శాఖకు కూడా పిర్యాదు చేశావు. కాని నిరూపించలేక పోయారు. గతంలో 5సంవత్సలు వైసిపి పార్టి అదికారములో ఉండే సమయంలోనే నిరూపించలేక పోయావు. తాను దొంగగా కరెంటు వాడుతుంటే మీ పార్టి అదికారములో ఉన్న సమయంలో నాపై కేసు కట్టించి జైలుకు పంపిఉండాలి .కాని నాడు నిరూపించలేక పోయావు. నేడు ఎలా సాద్యము అవుతుంది. అలా నిరూపించలేక పోతే నీవు సర్పంచు పదవికి రాజీనామా చేస్తావా అంటు సవాల్ విసిరారు. అలాగే ఒక ప్రముఖ విలేకరి ఒక పార్టి పత్రికను అడ్డు పెట్టుకుని నాపై పత్రికలో వ్రాశారు. అక్రమంగా విద్యుత్ వాడుతున్నానని మరి అయన నిత్యము విలాసవంత ఉంటున్న ప్రెస్ క్లబ్‌కు మీటరు ఉందా?నీవు దొంగ కరెంటు వాడుకోవడము లేదా. మరి అలాంటప్పుడు మీరు అక్రమంగా వాడుకుంటున్నట్లే కదా దీనికి ఏమి సమాదానము చెబుతావని ప్రశ్నంచారు. 10సంవత్సరాల నుండి ప్రెస్ క్లబ్ పేరుతో కరెంటును వాడుకుంటున్నారు కదా ఎంత బిల్లు చెల్లించారో చెబుతారా విలేకరిగారూ అంటు ప్రశ్నించారు.ఏదిఏమైన తాను అక్రమ విద్యుత్‌ను వాడుతున్నానని నిరూపించలేక పోతు సర్పంచు పదవికి రాజీనామా వేస్తారా అంటు మరో మారు సవాల్ విసిరారు.

## చిన్నహ్యేట శేషగిరికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి కేటాయించాలి

**- పత్తికొండ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గూళ్యం ఎల్లప్ప**

**ఆలూరు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యేట శేషగిరికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి కేటాయించాలని పత్తికొండ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గూళ్యం ఎల్లప్ప అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఎస్‌సి రిజర్వుడ్ స్థానాన్ని కేటాయించినందుకు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెదేపా గత 25సం॥లుగా క్రియాశీలకంగా పనిచేస్తూ తను అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ ఆలూరు నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లను, ఎంపిటిసీలను,జడ్‌పిటిసిలను కూడా ఏకగ్రీవం చేసిన ఘనత చిన్నహ్యేట శేషగిరికి దక్కుతుందన్నారు. తెదేపాలో కల్మషం లేని నాయకుడు విద్యావంతులు ప్రతి మండలానికి సుపరిచితుడు చిన్నహ్యేట శేషగిరి అని మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి కల్పిస్తే ఆలూరు నియోజకవర్గంలోని మార్కెట్‌యార్డు అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత శేషగిరి తీసుకుంటారన్నారు. మరీ ముఖ్యంగా హొళగుంద మండలం కర్ణాటక సరిహద్దులో కలిగి ఉందని ఈ మండలంలో గతంలో ఐజిఆర్ యస్ ప్రవీణ్ కుమార్ పోలీసు అధికారిని పిలిచి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి అక్కడి ప్రజలను చైతన్యం చేసిన ఏకైక వ్యక్తి చిన్నహ్యేట శేషగిరి అన్నారు. కావున మార్కెట్‌యార్డు పదవి కల్పిస్తే ఆలూరును సస్యశ్యామలం చేస్తారన్నారు. సిఎం చంద్రబాబు స్పందించి చిన్నహ్యేట శేషగిరికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు.

## రమణీయం...బండేగురుని రథోత్సవం



**నందవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** మండల పరిధిలోని పూలచింత గ్రామంలో నేడు 119వ బండేగురుస్వాములు రథోత ్సవం రమణీయంగా జరుగుతుందని మఠం వ్యవస్థాపకుడు 5వ పీఠాధిపతి శ్రీజయశంకరాస్వామి తెలిపిన విధంగా ముందుగా వేకువజామున 6 గంటల నుండి 8 గంటల వరకు మఠంలో పరమపూజ్య శ్రీ వర బండే గురుమూర్తికి విభూతి, కుంకుమార్చన, రుద్రాభిషేకం వంటి ప్రతే ్యక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ, కర్నాటక మఠం భక్తులకు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి గ్రామంలో పురవీధుల గుండా పల్లకీ సేవ, నందికోలు, 4 గంటలకు రథోత ్సవం, రాత్రి 10 గంటలకు అఖండ భజన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో తన, మన, ధన సేవలతో శ్రీ వర బండే గురువుల కృపకు పాత్రులు అవుతారని బండే గురుస్వామి, గ్రామ సర్పంచ్ అక్కమ్మవ్వల తెలిపారు.

## నేషనల్ ఎల్జిబిలిటి టెస్టులో ప్రతిభ చాటిన సిఆర్‌పి కొండయ్య

**చాగలమర్రి, పిబ్రవరి 23, ప్రభాతవార్త :** చాగలమర్రి విద్యాశాఖాధికారి కార్యాలయంలో సిఆర్ఎంపిగా విధులు నిర్వహిస్తూ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల బాలుర క్లస్టర్ సిఆర్‌పిగా పనిచేసిన ఎం.కొండయ్య నేషనల్‌ఎల్జిబిలిటి టెస్టుకు అర్హత సాధించారు. ఆంధుడైన ఈయన జనవరిలో జరిగిన టెస్టులో అర్హత సాధించారు. అర్హత సాధించిన కొండయ్యను ఎంఇఓ అనురాధ, నయంతుల్లా, పలువురు ప్రనాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్‌సి సంఘం వారు, తదితరులు అభినందించారు.

## ఆరోగ్య కార్యకర్త వసుంధర ఆధ్వర్యంలో మందుల పంపిణి

**: ఉచిత వైద్యశిభిరంలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు**



**ఆత్మకూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే శివస్వామి భక్తాదులకు నంద్యాల జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం ద్వారా భక్తులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించి ఆదివారం మండల పరిధిలోని రాదాపురం సమీపంలో ఇందిరేశ్వరం, శ్రీపతిరావ ్రపేట గ్రామాలకు చెందిన ఆరోగ్య కార్యకర్త వసుంధర ఆధ్వర్యంలో మందుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ప్రతి రోజు పాదయాత్రగా వెళ్లే భక్తులకు శివస్వాములకు వైద్యాధికారులు సూచించిన ఆదేశాలతో వైద్య శిభిరంలో కావాల్సిన మందులను పంపిణి చేస్తున్నామన్నారు. శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే శివభక్తులకు జిల్లా వైద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపులో పాదయాత్రీకులకు మెరుగైన వైద్యచికత్సలు అందించే విదంగా ముందుంటామని అన్నారు. ప్రతి రోజు పాదయాత్రగా వెళ్లే శివస్వామి భక్తులకు కావాల్సిన మందులు అందజేయడం జరుగుతుందని వివరించారు. అత్యావసర పరిస్థితులో కావాల్సిన శివభక్తులకు ఆనారోగ్య పరిస్థితులు దృష్టిలో ఉంచుకోని మెరుగైన వైద్య సదుపాయాల కోసం ఉన్నత వైద్యాధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. కాళ్ళనొప్పులు, జ్వరం, దగ్గు, ఇతర జబ్బులకు సంబందించిన మందులను అందజేయడం జరుగుతుందన్నారు. వీరి వెంటా ఆశా కార్యకర్త చంద్రకళ, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు మాలల సింహగర్జనకు భారీగా తరలివెళ్లిన మాలమహానాడు నాయకులు



**బనగానపల్లె, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:**

కర్నూలులో జరుగుతున్న మాలల సింహగర్జన సభకు బనగానపల్లె నియోజకవర్గం నుండి మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ మేరకు ఆదివారం రా ష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు కేడం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలాల నుండి భారీగా వచ్చిన మాలమహానాడు నాయకులు, కార్యకర్తలతో కలిసి కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న హలో మాల ఛలో కర్నూలుకు సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కేడం సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల సత్తా చూపిస్తామని, మాల, మాదిగల మధ్య చిచ్చుపెడుతున్న ప్రభుత్వాలు చూస్తున్నయన్నారు. అందుకు మాలలు ఇప్పటి నుంచి బయటకు వచ్చి పోరాటాలు చేసి వర్గీకరణను అడ్డుకుంటామని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో మాలల ప్రతి కార్యక్రమం ముందుండి నడిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులు కోగిల రంగమ్మ, జిల్లా అధ ్యక్షులు ఓబయ్య, ఆల్వకొండ బాబు, నందవరం బాలయ్య, నందివర్గం చంటెన్న, గోనవరం శేఖర్, బెలుం సుబ్బరాయుడు, శేఖర్, బాల ఓబయ్య, అధిక సంఖ ్యలో మాల సోదరులు పాల్గొన్నారు.

# మహిమాన్వితుడు.. బ్రహ్మగుండేశ్వరుడు..!

**- ఫిబ్రవరి 26 నుంచి మార్చి1 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు...**



**వెల్దుర్తి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త**
ఉమ్మడి కర్నూలు జిల్లాలోని శైవక్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో మహిమాన్వితుడు బ్రహ్మగుండేశ్వరుడిగా శ్రీ కామేశ్వరిసహితబ్రహ్మేశ్వరస్వామి భక్తులను అలరిస్తున్నాడు. ప్రతి ఏటా ఇక్కడ దాదాపు 20 నుంచి 25 వేల వరకు భక్తులు మహశివరాత్రి ఉత్సవాలకు హాజరుకానున్నారు.

**-బ్రహ్మగుండక్షేత్ర మహత్యం..**
బ్రహ్మగుండక్షేత్ర మహత్యంగురించి పురాణాలు చెబుతూనే ఉన్నాయి. పూర్వం ద్వాపర యుగమున జనమేజయ మహారాజు సర్పయాగం నిర్వహించి సర్పశాపం వలన కుష్టావ్యాధి పీడితుడయ్యెను. ఆ వ్యాధి నివృత్తికోసం బ్రహ్మేశ్వరస్వామిని ప్రతిష్ట చేసినట్లు చారిత్రక ఆధారం కనపడుచున్నది. ధర్మాంగదుడు అను రాజు ఋషి శాపం వలన సర్పాకృతిని పొందెను. తీర్థయాత్రల సందర్శనం వలన శాపవిమోచనం కల్గునని ధర్మాంగదుని సతీమణి తెలుసుకొని సర్పాకృతి గల తన భర్తను తలమీద ఉంచుకొని సమస్త తీర్థక్షేత్రములు తిరిగినను శాపవిముక్తి కలుగలేదు. చివరికి బ్రహ్మగుండేశ్వరస్వామి క్షేత్రం నందలి పుష్కరిణిలో స్నామాచరించి బ్రహ్మేశ్వరున్ని సేవించగా సర్పాకృతి గల ధర్మాంగదుడు శాపవిమోచితుడై తిరిగి మానవునిగా అవతరించెను. ఇటువంటి మహిమాన్వితమైన బ్రహ్మగుండేశ్వర క్షేత్రదర్శనం, భక్తాదులకు సమస్త సుఖశాంతులు, ఆయురారోగ్య ఐశ్వర్యములు కలుగజేయుటలో సందేహం లేదు. ఇంతటి గొప్ప చరిత్ర గల శైవక్షేత్రం బ్రహ్మగుండ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచినది. ఈ క్షేత్రంలో పాము కాటు వేస్తే చనిపోరని, చెట్టు మీద నుంచి కింద పడితే చనిపోతారని వేదపండితులు, గ్రామపెద్దలు చెబుతారు.

**-బ్రహ్మగుండంలో శివరాత్రి ఉత్సవాల వివరాలు...**
బ్రహ్మగుండం ఆలయ ఛైర్మెన్, శ్రీ బ్రహ్మేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఇఒ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి1వ తేది వరకు శివరాత్రి బ్రహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 26న బుధవారం ఆలయంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, పంచ గవ్య ప్రార్థన, మంట పారాధాన, అంకురారోపణం రాత్రి 12.10 నిమిషాలక వృశ్చికలగ్నంలో లింగోద్భవకాలమున శివపార్వతుల కళ్యాణోత్సవం అశేషభక్తజనుల నడుమ వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య, దేవాలయ ప్రాకారం చుట్టూ స్వామివారికి శేషవాహనోత్సవం నిర్వహిస్తున్నారు. 27.02.2025న గురువారం గణపతిపూజ, మంటపారాధన, బలిహారణం, 28.2.2025న శుక్రవారం సాయంత్రం 5గంటల 25 నిమిషాలకు శ్రీ బ్రహ్మేశ్వరస్వామి, గంగాదేవి, గౌరిదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులతో రథోత్సవం జరుగును. మార్చి1న శనివారం వసంతోత్సవం ఉదయం 9గంల నుంచి 11 గంటల వరకు ఆలయ



ప్రాంగణంలో, రాత్రి 7.30 నిమిషాలకు వెల్దుర్తి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం గ్రామపెద్దల ఆధ్వర్యంలో జరుగునని ఇఒ తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నిరకాల మౌలికవసతులు కల్పిస్తున్నామన్నారు. త్రాగునీటిని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయం ఎదుట పోలీస్ ఔట్‌పోస్టుతో పాటు, వైద్యశిబిరంను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఆలయ ప్రాంగణంలో వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇఒ లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో గత కొన్నిరోజులుగా పారిశుద్ధ్యకార్మికులు పారిశుద్ధ్యపనులు చేపట్టారు.

**- భక్తులకు అల్పాహారం..**
మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 26న సాయంకాలం నుంచి రాత్రి వరకు బ్రహ్మగుండానికి వచ్చే భక్తులకు కీ.శే. కెయి. మాదన్నగారి సంస్మరణార్థము వారి కుమారులు మాజీ డిప్యూటీ సిఎం కెయి క్రిష్ణమూర్తి, మాజీమంత్రి, ఎంఎల్‌సి కెయి ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబులచే అల్పాహారం ఏర్పాటు చేయబడ్డాయన్నారు.

**-మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబీకులు అల్పాహారం ఏర్పాటు...**
చెరుకులపాడు గ్రామం కీ.శే.కె.శివారెడ్డి, కె.చెరుకులపాడు లక్ష్మీనారాయణరెడ్డి, వైకాపా కార్యకర్త బోయసాంబశివుడుల సంస్మరణార్థం వారి



కుటుంబసభ్యులు వైకాపా రాష్ట్రకార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి సతీమణి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్. కె. వెంకట్రామిరెడ్డి, వైకాపా యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి వారి కుటుంబసభ్యులచే భక్తులకు అల్పాహారం సమర్పణ ఉంటుందన్నారు. పూజస్టార్ టివి నెట్‌వర్క్ నిర్వాహకులు టి.ఇ. బలరాంగౌడ్ వెల్దుర్తి వారిచే బ్రహోత్సవ కార్యక్రమాలు ప్రసారం చేయబడునన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ ఇంచార్జ్ ఏఇ ఆధ్వర్యంలో సిబ్బందితో ప్రత్యేక ట్రాన్స్‌ఫారం ఏర్పాటుచేసి, లైన్‌ను లాగించి చర్యలు తీసుకున్నారు.

**- ఉత్సవాలకు గట్టి పోలీస్‌బందోబస్తు...**
ఈనెల 26 నుంచి మార్చి1వ తేదివరకు నిర్వహిస్తున్న బ్రహ్మగుండం బ్రహ్మేశ్వరస్వామి ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై అశోక్, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ సుకుమార్, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు. చేపట్టారు. ప్రత్యేకంగా క్యూలైన్, కోనేటి వద్ద, పార్కింగ్ వద్ద ఆలయ ముఖద్వారం ముందు పోలీసు సిబ్బంది బందోబస్తుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సిఐ, ఎస్సైలు ఆలయ ఇఒ, గ్రామపెద్దలతో కలిసి బ్రహ్మగుండాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

## ఘనంగా హర్ష వలి మహమ్మద్ ఖాద్రి ఊరుసు.



**ఆదోని రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.**
మండల పరిధిలోనిఇస్వి గ్రామంలో వెలిసిన హజరత్ సయ్యద్ హర్ష వలి ఖాద్రియ. హజరత్ సయ్యద్ మహమ్మద్ ఖాదరియా ఉర్సు వలి. దూద్ పీరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ స్వామివారి మొక్కలను తీర్చుకునేందుకు ఆంధ్ర లోనే కాకుండా తెలంగాణ కర్ణాటకలా నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తాదులు వచ్చి వారి యొక్క మొక్కును తీర్చుకుంటున్నారు శనివారం గంధం ఆదివారం ఉరుసు జరిగింది విచ్చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఆదివారం రాత్రి ఖావాలి. సోమవారం జీయరత్ జరుగునని వారు తెలిపారు

## రోడ్లు వెడల్పు లేనందునే విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు.

**: డి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనపురం ఉదయ్**



**ఆదోని ఫిబ్రవరి 23 ప్రభాత వార్త** : ఆదోని పట్టణంలో రోడ్లు వెడల్పు లేనందువల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువ ఉండటం వల్ల విద్యార్థులు ప్రాణాలుకు భద్రత లేక పోతుంది. ఎన్నికలు ముందు ఆదోని లో ప్రధాన సమస్య ట్రాఫిక్ సమస్యను మేము అధికారంలోకి వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తాం అంటూ, ఉచిత హామీలు ఇస్తున్నారే కానీ, పరిష్కరించే లోపు రోడ్డు దాటే సమయంలో ప్రాణాలు పోతున్నాయి. ప్రాణాలు పోయిన తర్వాత ట్రాఫిక్ సమస్య పరిష్కరించిన అధికారులు ప్రాణాలు తీసుకువస్తారా...?? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాము... ఆదోనిలో ఇంత ట్రాఫిక్ సమస్య ఉన్నా కూడా పెద్ద పెద్ద వాహనాలు ఆదోనిలో వెళ్తున్న పరిస్థితి ఏర్పడింది. ఆర్టీవో అధికారులు చూసి చూడనట్లు ఉండటం వల్ల ఈరోజు ఆదోనిలో రోడ్డు కెపాసిటీ లేకున్నా కూడా పెద్ద పెద్ద వాహనాలు వెళుతున్నాయి మృతి చెందిన విద్యార్థికి నష్టపరిహారం చెల్లించి మరో ప్రాణం పోకుండగా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము

## యుటిఎఫ్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి నవీన్ పాటి



**ఆదోని ఫిబ్రవరి 23 సుప్రభాత వార్త :**
2023 జులై 1 నుంచి రావాల్సిన 12వ పిఆర్సి జాడ ఎక్కడని యు టి ఎఫ్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి నవీన్ పాటీ ప్రశ్నించారు. ఆదోని నందు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 11వ పిఆర్సిలో 23 శాతం ఫిట్మెంట్ మాత్రమే ఇచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన టిడిపి కూటమి ప్రభుత్వం 12 పిఆర్సికి సంబంధించి ఒక్క మాటైనా మాట్లాకపోవడం సరికాదన్నారు. ప్రతి ఐదేళ్లకోసారి పిఆర్సి కమిషన్ వేసి ద్రవ్యోల్బణం ఆధారంగా ఉద్యోగుల వేతనాలను స్థిరీకరించడం ఉద్యోగుల హక్కు అని, ఆ హక్కును ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12వ పిఆర్సి చైర్మన్‌న్ను నియమించాలని, రిపోర్టు వచ్చేలోపు ఐఆర్ 30 శాతం ప్రకటించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సుమారు రూ.25 వేల కోట్ల బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడి పట్ల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించేలా ప్రభుత్వ విధానాలు ఉండాలని అన్నారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి జీవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ జి శ్రీనివాసులు ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున వై రామాంజనేయులు జిల్లా అకాడమిక్ కన్వీనర్ నరసయ్య గౌడ్ కౌతాల మండల ప్రధాన కార్యదర్శి ఓంకార్ యుటిఎఫ్ నాయకులు నాగలక్ష్మి, జి కళ్యాణి, విజయలక్ష్మి, వై నారాయణ, జీ జనార్ధన, ఎల్ కె బసప్ప, శివ కుమార్ గౌడ్, సిద్ధప్ప, రంగన్న, నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## 25న జరిగే ర్యాలీనా విజయవంతము చేయండి



**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తప్రతినిధి**
కృష్ణానదియా యాజమాన్యము కర్నూల్లో ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 25నరాయలసీమ సాగునీటి సాదన సమితిఇ తలపెట్టిన ర్యాలీని విజయవంతము చేయలని సమితి అధ్యక్షులు బొజ్జా. దశరథరామిరెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని బాలాజీ కాంప్లెక్సు పరిసర ప్రాంతాలోని వాణిజ్య వర్గాలు ప్రజలతో కెఆర్‌యంబి అవశ్యకతను గురించి వివరించారు. కెఆర్‌యంబి కర్నూలో ఏర్పాటు చేయడము వలన నదీ జలాల పంపిణీ సక్రమ నిర్వహణ జరిగి మన ప్రాంతంలోని రిజర్వాయర్లు నిండు కుండలా వుండి రైత్తాంగానికి సరియిన సమయంలో నీరందించవచ్చుని అదే సమయంలో రాయలసీమ ప్రాంతంలో నీటాఇ లభ్యత పుష్కలంగా వుంటుందని దీని వలన పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలవాతావరణం కలుగుతుందన్నారు. తద్వారా ఇక్కడ నిరుద్యోగ యువతకు ఉపాది లబిస్తుందని అంతేకాక సాగు త్రాగునీటి సమస్యలు తీరుతాయని వివరించారు. కెఆర్‌యంబి సాదనకోసంఈ నెల 25వ తేదిన తలపెట్టిన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగామణ కార్యక్రమంలో సమితి ఉపాద్యాక్షులు వైయస్‌రెడ్డి సౌదాగర్‌ఖాశీంమియా మహబూబ్ బాషా, నిట్టూరు సుదాకరురావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక




**రుద్రవరం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
మండలంలోని చిన్నకంబలూరు ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎడవలినాగరాజు కుమార్తె తేజేశ్వరి, మద్దూరు నాగరాజు కుమారుడు ప్రవీణ్‌లు ఎంపికయ్యారు. ప్రైవేటు ఉపాధ్యాయుడు బంగి హుసేన్ సహకారంతో మెరిట్‌స్కాలర్‌షిప్‌కు విద్యార్థులు ఎంపికైనట్లు తల్లిదండ్రులు తెలిపారు. మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యేందుకు ప్రత్యేక చొరవచూపిన బంగిహుసేన్‌కు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు స్కాలర్‌షిప్‌నకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలి




**దేవనకొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ మునెప్ప, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి రమీజాబి, జిల్లా నాయకులు ఎమ్ నరసరావులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం దేవనకొండ నందు ఆశా వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు డి రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేసేంతవరకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మరియు 8గంటల పని విధానం అమలు చేయాలన్నారు. అప్‌లోడ్ ఖాళీగా ఉన్న ఆశాపోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు. రిటైర్మెంట్ వయసు 60నుండి 62సం॥లకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు, నెలకు పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. ఆశాకార్యకర్త డ్యూటీలో మరణిస్తే ఎక్స్‌గ్రేసియా రూ.5లక్షలు చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మరణించిన ఆశాల దహన సంస్కారాలు ఖర్చులకు రూ.20వేలు, ప్రమాద భీమా రూ.10లక్షలు, గ్రూప్ ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలుక అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఆశా యూనియన్ నాయకులు తులసమ్మ, రాధిక, రాధ, నాగవేణి, అరుణ, సువర్ణ, నాగలక్ష్మి, హైమావతి, సుజాత, కృష్ణవేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ, జ్యోతి, మీనా, వరలక్ష్మి, రామక్క, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాపురంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
మండల పరిధిలోని బాపురం గ్రామంలో శ్రీశ్రీ గంగాభవాణి జాతర సందర్భంగా పీఠాధిపతులు బసలింగమ్మ అవ్వ ఆశీస్సులతో రాఘవేంద్రరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు గణేష్, అంజి, మహదేవ, నరసప్ప, హనుమంతరెడ్డి, సిపిఎం హనుమంతు, మహేష్, కామవరం వీరేష్‌గౌడ్, బసిరెడ్డి, నాగేష్‌లు ఆదివారం విలేకర్లకు తెలిపారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేలు, నాల్గో బహుమతి రూ.5వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని జిల్లాలో ఆసక్తి గల క్రీడాకారులు వచ్చే నెల 2వ తేదీలోపు రూ.600లు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు. టోర్నమెంట్‌కు హాజరయ్యే క్రీడాకారులు నిబంధనలకు లోబడి ఆడాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 6305434011, 7799210705ను సంప్రదించాలని కోరారు.

## ఆశావర్కర్ యూనియన్(ఏఐటియుసి) నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**దేవనకొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆశావర్కర్ యూనియన్(ఏఐటియుసి) నూతన జిల్లా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఎం నరసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి రాధ, ప్రధాన కార్యదర్శిగా డి రమీజాబీ, ఎమ్ తులసమ్మ, చాంద్‌బి, కోశాధికారిగా ఎం నాగలక్ష్మితో పాటు 28మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మునియప్ప తెలిపారు.

## అన్నదాత సుఖీభవ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి



**నందికొట్కూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
పిఎం కిసాన్ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాలలోకి వెంటనే జమచేయాలని సిపిఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్రం ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాబినెట్లో కేంద్రం నిధులతో పాటు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని తీర్మానించారని కావున వెంటనే విడుదల చేయాలన్నారు. ఇప్పటికే రైతులు పంటలకు గిట్టుబాటు ధరలేక అతివృష్టి అనావృష్టి వల్లో తీవ్రంగా నష్టపోయారని, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి పంట నష్ట పరిహారం ఇవ్వలేదని రైతులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్న పట్టించుకునే వారే లేరనిఇ ఆయన తెలిపారు. రైతులకు కిసాన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రతి ఒక్కరైతు, కౌలు రైతులను వ్యవసాయ అధికారులు చేయాలని దీంతో వారికి సంక్షేమ పథకాలు వర్తిస్తాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసేటువంటి పథకాలు అమలు కావాలంటే రిజిస్ట్రేషన్ తప్పని సరి చెప్పడంతో కేవలం రైతుల భూములను మాత్రమే కిసాన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అలా కాకుండా అసైన్మెంట్ భూములు అనుభవంలో ఉన్న రైతులను, కౌలు రైతులను రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఏసన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్.బీబీ. లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.,

## నాల్గవ తరగతి ఎన్నికలు ఎకగ్రీవం అధ్యక్షులుగా యస్‌యండి వుశేన్




**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
కోవెలకుంట్ల తాలూకా ప్రభుత్వం నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఎకగ్రీవంగా నిర్వహించగా అధ్యక్షులుగా యస్‌యండి వుశేన్ ఎన్నికైనారు. అది వారము అల్ అంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాల్గ తరగతి ఉద్యోగుల సంఘానికి ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల జిల్లా అధ్యక్షులు జి.గోవిందు అధ్యక్షతన మాజీ యన్‌జిఓ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు గువ్వల రామకృష్ణా రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఎన్నికల అదికారిగా పి.దుర్గకుమారు వ్యవహరించారు. ఎన్నికల ఎకగ్రీవము కావడముతో అధ్యక్షులుగా యస్‌యండి వుశేని, (అర్అండ్‌బిశాఖ)ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు (పశుసంర్ధకశాఖ), యస్‌బాష( సబ్‌రిజిస్టారుఅఫీసు), కార్యదర్శిగా యన్‌మద్దిలేటి( రెవెన్యూశాఖ), సంయుక్తకార్యదర్శుగా యస్.ప్రబాకరు(రెవెన్యూశాఖ), బిపెద్దఓబులేసు(అర్అండ్‌బిశాఖ) కోశాదికారిగా ఖాజావుశేని(పిఅర్ శాఖ) ఇసి మెంబరుగా సుధీరుకుమారు(అర్అండ్‌బి శాఖ)ల్లో పని చేస్తు నాల్గవ తరగతి ఉద్యోగులు ఎకగ్రీవముగా ఎన్నిక అయ్యారు. వారు 3 సంవత్సరాల పాటు అపదవిలో కొనసాగుతారు.

## 2వ వార్డుకు నెలరోజులుగా మంచి నీటి సరఫరా బంద్..!

**- గ్రామ సర్పంచ్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం**

**- వేసవిలో నీటి కోసం అవస్థలు పడుతున్నా తమ బాధలు ఎవరూ పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆవేదన**

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో 2వ వార్డుకు సంబంధించి పైప్‌లైన్ అస్తవ్యస్థమై నెలరోజుల నుండి మంచి నీటి సరఫరా బంద్ అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని పలుమార్లు గ్రామ సర్పంచ్ రామాంజనేయులుకు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అసలే వేసవికాలం ఆపై నెలరోజులుగా తమ వార్డుకు మంచి నీరు రాకపోతే ఎలా ఉంటుందో మీరు అర్థం చేసుకోవచ్చని 2వ వార్డు ప్రజలు ఆదివారం విలేకర్ల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో రెండు పెద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఉన్నా అందులో నీరు పుష్కలంగా ఉన్నా పాలకుల నిర్లక్ష్యం వల్ల సరైన పద్దతిలో పైప్‌లైన్లు వేయక పెద్దకడుబూరు గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. 2వ వార్డులో నీరు దొరకక ఉన్న వాళ్లు ఎదోరకంగా నీరు తెప్పించుకుంటున్నారని మద్యతరగతి ప్రజలు ఎవరికి చెప్పుకోలేక పక్కవార్డులోకి వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇంకా ఎన్నిరోజులు నీటి కోసం ఇబ్బందులు పడాలని సర్పంచ్‌ను, సంబంధిత అధికారులను ప్రశ్నించారు. మండల హెడ్ క్వార్టర్‌లోనే నీటి పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో నీటి సమస్య ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. నీటి సమస్య ఉందని గ్రామసర్పంచ్‌కు, పంచాయతీ కార్యదర్శికి చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి 2వ వార్డుకు మంచినీటి సరఫరా కల్పించాలని లేకపోతే ఎంపిడిఓ కార్యాలయం ముట్టడిస్తామని పలువురు వార్డు ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## విలువలకు క్రమశిక్షణకు మారుపేరు కేజీఆర్ కళాశాల

**- ప్రిన్సిపాల్ సదాశివమూర్తి**



**బనగానపల్లె, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణకు మారుపేరు కంకర గుర్రెడ్డి కళాశాల అని కళాశాల ప్రిన్సిపాల్ సదా శివమూర్తి పేర్కొన్నారు. కేజీఆర్ కళాశాల నందు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సభను మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేజీఆర్ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు, కీ.శే. కంకర గుర్రెడ్డి తనయుడు, కళాశాల కరస్పాండెంట్ కె.రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా పిల్లలు ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని కళాశాలలకు పంపించడం జరుగుతుందని తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకుని పిల్లలు మంచి ప్రవర్తనతో మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్తానాల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అబ్బాస్, రామకృష్ణయ్య, ప్రసాద్, నాగేశ్వరరెడ్డి, చెన్నప్ప, జయరాముడు, మద్దిలేటి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెరనికి లింగేశ్వర పట్టా దేవర మహోత్సవ కార్యక్రమంలో సామూహిక వివాహాలు



**హోళగుంద ఫిబ్రవరి 23, ప్రభాతవవార్త:** మండల పరిధిలోని ముద్దటమగి గ్రామంలో శ్రీ నెరణికి లింగేశ్వర స్వామి ద్వితీయ పట్టాభిషేకం దేవర కార్యక్రమం బీరప్ప స్వామి మెళడొళ్ళులతో మారుమోగింది. గ్రామ ప్రజలు సహకారంతో అంగరంగ వైభవంగా జరిగింది. అలాగే దేవర సందర్భంగా 60 సామూహిక వివాహాలు జరిగాయని గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి రామాంజనేయులు గాదిలింగ ఈరన్న వైసిపి కో కన్వీనర్ లక్ష్మన్న జయరామ్ గజ్జప్ప కెంపు గర్జప్ప చాగప్ప తెలిపారు ఈ కార్యక్రమంలో దాదాపు 20,000 మంది పైగా ముద్దటామగి భక్తులు వచ్చి చేరుకున్నారు నెరనికి లింగేశ్వర స్వామి ద్వితీయ పట్టాభిషేకం సందర్భంగా గ్రామస్తులు గంగి పూజ ఆకు పూజ మహా మంగళహారతి తదితర పూజలు అందుకున్నారు సామూహిక వివాహాలు దాదాపుగా 60 జంటలు ఒకటయ్యారని ఎలాంటి కార్యక్రమం చేపట్టడం వల్ల మా గ్రామానికి ఎంతో మేలు జరుగుతుంది ఆ గ్రామస్తులు తెలిపారు నెరనికి లింగేశ్వర స్వామి పట్టాభిషేక కార్యక్రమం 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని ఆ గ్రామ పెద్దలు తెలిపారు వచ్చిన భక్తులకి గ్రామము తరపున అన్నదాన కార్యక్రమం చేపట్టారు

## ఉపవాస దీక్షకు ముస్తాబవుతున్న మసీదులు

**హోళగుంద ఫిబ్రవరి 23, ప్రభాతవవార్త:** మండల కేంద్రమైన హోళగుంద తో పాటు ఎల్లార్తి వందవాగిలి గజ్జహళ్లి నెరనికి తదితర గ్రామాల్లో వచ్చేనెల 1 లేదా 2 తేదీన ప్రారంభమై రంజాన్ నెల కటోర ఉపవాస దీక్ష కోసం అహలె హదీస్ మసీదు లు, ఆహలేశున్నతుల్ జమాత్ మసీద్, తబ్లిక్ మసీద్, రాజా నగర్ లోని మసీదు ముస్లిం కమిటీ మరియు ముతవల్లీలు అన్ని రంగులతో ముస్తాబు చేస్తున్నారు. రంజాన్ నెలలో ఉపవాస దీక్షలతో పాటు ఐదు పూటల నమాజు మరియు రాత్రి వేళలో ప్రత్యేకంగా చేసే తరాబి నమాజు కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ముతవల్లిలు కొలిమి వాహిద్, ముల్లావలి, ముల్లా షబ్బీర్, శాలి ఫక్రుద్దీన్, డాక్టర్ ఖాసీం, పింజారు సనావుల్లా, ముల్లా అల్లా బకాష్ ఆదివారం తెలిపారు. ప్రార్థన కోసం వచ్చే ముస్లిం సోదరులు, మహిళలు, బాల బాలికలు, కటోర ఉపవాస దీక్షల కోసం మసీదులో త్రాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు సదుపాయం కల్పించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. మసీదులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండలంలోని అన్ని మసీదులను రంజాన్ నెల సందర్భంగా మసీద్ ముసవల్లీలు అన్ని హంగులతో ముస్తాబు చేశారు. సంబంధిత అధికారులు రంజాన్ నెలలో త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధం లోపించకుండా చూడాలని టిడిపి నాయకులు అబ్దుల్ సుభాన్, డి ఎస్ భాషా, మోయిన్, బడే గర్ అబ్దుల్లా, ముల్లావలి కోరారు.

## వ్యాపారమే ధ్యేయంగా విద్యాహక్కు చట్టాలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
మార్కెట్లోకి కొత్త విద్యా సంస్త వ్యాపారమే ధ్యేయంగా విద్యాహక్కు చట్టాలని తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను కట్టడి చేయడంలో విద్యాశాఖాధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న తీవ్రంగా విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్మిషన్ లేనటువంటి బన్సల్ క్లాసెస్ పేరు మీద అడ్మిషన్ ఒపెన్ అని పెట్టుకున్న ఇంచార్జీలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష అందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సెమినార్‌కు పంపించినటువంటి ప్రతి పాఠశాలలో కూడ ముందస్తు అడ్మిషన్లతో పాటు పాఠ్యపుస్తకాలు కూడ అమ్ముతూ వ్యాపారమే ధ్యేయంగా సాగిపోతున్నటువంటి పాఠశాలలు అని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అభి, సి అశోక్, సిద్ధు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగా కొండకు(అహోబిలం) చేరుకోనున్న పార్వేట పల్లకి

**రుద్రవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** అహోబిలలక్ష్మీనరసింహస్వామి పార్వేట వేడుకల్లో భాగంగా ఉత్సవమూర్తులు ప్రహ్లాదవరదస్వామి, జ్వాలానరసింహస్వాములు కొలువైన పల్లకి ఒక రోజు ముందుగా అహోబిలక్షేత్రానికి చేరుకుంటుందని అహోబిల క్షేత్ర పరిపాలనాధికారి సౌమ్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం రుద్రవరం అటవీ కార్యాలయంలో ఈనెల 27న పార్వేటపల్లకిలో కొలువైన ఉత్సవమూర్తులకు అటవీ అధికారులు వీడ్కోలు పలకవలసి ఉండగా ఒక రోజు ముందుగా ఈనెల 26న రాత్రి వీడ్కోలు పలకాలని సమాచారం తెలియజేశారు. ఈ సందర్భంగా రేంజర్ శ్రీపతినాయుడు మాట్లాడుతూ ఒక రోజు ముందుగా పార్వేట ఉత్సవమూర్తులకు వీడ్కోలు పలికేందుకు ఏర్పాటుచేస్తున్నట్లు తెలియజేశారు. ఇదిలా ఉండగా అహోబిల దేవస్థానం వారు నిర్ణయించిన ప్రకారం పార్వేటపల్లకి ఈనెల 28న అహోబిలం చేరుకోవాల్సి ఉండగా ఒక రోజు ముందుగా 27న అహోబిలం చేరుకుంటుందని అహోబిలక్షేత్రపరిపాలనాధికారి సౌమ్యనారాయణ తలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డిఆర్ఓ ముర్తుజావలి పాల్గొన్నారు

# కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇలవేల్పు యాగంటి ఉమామహేశ్వరులు

**- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వసిద్ధం**
**- అంగరంగ వైభవంగా కార్యక్రమాల నిర్వహణ**





**బనగానపల్లె, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** ఎంతో పేరెన్నికగన్న ప్రసిద్ద శైవక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర దేవస్థానం భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా స్వామివార్లు ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రంగా బాసిల్లుతోంది. ఈనెల 25వ తేది నుండి మార్చి 1వ తేది వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాట్లు ముమ్మరంగా చేపట్టినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. యాగంటి క్షేత్రం కర్నూలు జిల్లాలో చాలా ప్రసిద్ధిచెందింది. ప్రసిద్ధిచెందిన ఆలయం ఇక్కడ ఉన్న నందీశ్వరునికి దేశవ్యాప్తంగా ప్రచారం ఉంది. యాగంటిక్షేత్రంలో ప్రధాన ఆలయంలో శ్రీ ఉమా మహేశ్వరులు లింగాకృతిలో దర్శనమిస్తారు. తొలుత ఈ ఆలయంలో శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్మాణం చేపట్టారు. అయితే వెంకటేశ్వరస్వామి విగ్రహంలో చిన్న లోపం ఉన్నందున స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించలేదని స్వయంభుగా ఆ చుట్టుప్రక్కలనే ఉమామహేశ్వరస్వామి వార్లు ఉన్న స్వామివార్లను తీసుకునివచ్చి ఆలయంలో ప్రతిష్ఠించారని ఒక కథ ప్రచారంలో ఉంది. లోపభూయిష్టమైన శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండపైనే సహజసిద్దంగా ఉన్న గుహలో ఇప్పటికి ప్రతిష్ఠించారు దర్శించుకోవచ్చు. ఇక్కడ ఉన్న పుష్కరిణిలోకి నీరు నందినోటి నుంచి ప్రవహిస్తుంటుంది.

**క్షేత్రంలో కాకులకు శాపం:** యాగంటిలో కాకి కనిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇందుకు సంబంధించిన కథ ఒకటి ప్రచారంలో ఉంది. పూర్వం ఈ ప్రాంతాన్ని దర్శించిన అగస్త్య మహర్షి అక్కడ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే బాగుంటుందని భావించారు. ఆయన విగ్రహాన్ని మొలుస్తుండగా చేతి బ్రొటనవేలికి గాయమైందటా. తన సంకల్పంలో లోపమేమో అనే సందేహం తలెత్తడంతో వెంకటేశ్వరస్వామి గురించి తపస్సు చేశాడటా. ఆ సమయంలో కాకులు ఆయన తపస్సుకు భంగం కలిగించడంతో అవి ఆ ప్రాంతంలో సంచరించకుండా నిషేధాన్ని విధిస్తూ శపించాడటా. ఈ కారణంగానే ఈ క్షేత్రంలో కాకులు కనిపించవని చెబుతారు.

**సహజసిద్ధమైన గుహలు:** యాగంటిక్షేత్రంలో సహజసిద్దంగా ఏర్పడిన కొండగుహలు మనల్ని ఆశ్చర్యచరితులను చేస్తాయి. వెంకటేశ్వరస్వామి గుహలో అగస్త్య మహర్షి శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అక్కడ ఉన్న వెంకటేశ్వరుడు భక్తుల పూజలు అందుకుంటున్నారు. ఆ పక్కనే మరో గుహలో శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి తపస్సు చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. అక్కడే బ్రహ్మంగారు శిష్యులకు జ్ఞానోపదేశం చేశారని ప్రసిద్ధి. దీనిని శంకర గుహ, రోకళ్ల గుహ అని కూడా అంటారు. యాగంటిక్షేత్రంలో భక్తులకు దేవస్థానం తరుపున వసతి సౌకర్యాలులేవు. అయితే ప్రైవేట్ వ్యక్తులకు చెందిన కాటేజీలు మాత్రం ఉన్నాయి.

అగస్త్య పుష్కరిణి: ప్రకృతిలో ఒడిలో పుట్టిన జలధార పర్వత సానువుల్లో నుంచి ప్రవహించి ఆలయ ప్రాంగణంలో ఉన్న అగస్త్య పుష్కరిణిలోకి చేరుతోంది. ఈ కోనేరులో అగస్త్య మహాముని స్నానమచరించిన కారణంగా అగస్త్య పుష్కరిణి అంటారు. ఏ కాలంలోనైనా పుష్కరిణిలో నీరు ఒకే మట్టంలో ఉండడం విశేషం. ఇందులోని నీటికి ఔషధ గుణాలు ఉన్నాయని స్నానమచరిస్తే సర్వరోగాలు నయమవుతాయని నమ్మకం. పుష్కరిణి నుండి ఆలయానికి వెళ్లడానికి మెట్ల మార్గం ఉంది. ప్రధాన గోపురం ఐదంతస్తులు కలిగి ఉంది. దీనిని దాటగానే రంగమండవం, ముఖమండవం వంటివి ఉన్నాయి. గర్భాలయంలో లింగరూపంపై ఉమామహేశ్వరుల రూపాలు ఉన్నాయి. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రచించిన కాలజ్ఞానంలో యాగంటి బసవన్న రోజు రోజుకు పెరుగుతుందని రాశారు.

**ఆలయానికి చేరుకునే మార్గాలు :** ఈ యాగంటిక్షేత్రానికి చేరుకునే భక్తులు కర్నూలు నుంచి సుమారు 100కిలోమీటర్ల దూరంలో ఉంది. కర్నూలు, నంద్యాల, బనగానపల్లె నుంచి యాగంటిక్షేత్రానికి బస్సు సౌకర్యాలు ఉన్నాయి.









### జిల్లా అభివృద్ధి చెందేలా ఆ దేవుళ్లు..

# దీవించాలని శ్రీశైలం పాదయాత్ర..!

**: వేలాది మంది అనుచరులతో పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరిన ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి**
**: నంద్యాల జిల్లా ప్రజల శ్రేయోస్సు కోసం పాదయాత్రగా వెళ్లడం నా అదృష్టం**



**ఆత్మకూరు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకోని శ్రీశైలం మహా పుణ్యక్షేత్రానికి ఓం నమ:శివాయ, హార హార మహాదేవ శంభో శంకర మమ్ము చేదుకో మల్లన్న అంటూ నల్లమల అరణ్యంలో ఓంకార నినాదాలతో మారు మ్రోగుతూ వేలాది మంది అనుచరులు, భక్తులు ఆధ్యాత్మిక ఆనందోత్సవాల మధ్య నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రహ్మోత్సవాలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకునేందుకు నల్లమల అభయారణ్యంలో సుమారు 50కిలోమీటర్ల దూరం కాలినడక పాదయాత్ర చేపట్టారు. ఆదివారం ఉదయం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలోని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించి పాదయాత్ర మొదలు పెట్టారు. వెంకటాపురం గ్రామ పెద్దలు, శివాలయం అర్చకులు ఎంపి శబరికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం గోసాయికట్ట శ్రీ వీరాంజనేయస్వామికి విశేష పూజలు చేసి, ముర్తుజావలి దర్గాలో దువా సమర్పించి పాదయాత్రగా నాగలూటి చెంచు గూడెం పాఠశాలను ఎంపి సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాగలూటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేసి పెద్ద దేవలాపురం భక్త బృందం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం పరిశీలించారు. రెడ్డి రాజులు నిర్మించిన తాపలు ద్వారా శ్రీశైలంకు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి కాలినడకన సాయంత్రం 4గంటలకు పెచ్చర్వు చెంచు గూడెంకు పాదయాత్ర సాగింది. చెంచు మహిళలు గూడెం పెద్దలతో వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆదివారం రాత్రి నల్లమల అరణ్యం భీమునికొలనులోనే ఎంపితో పాటు నడిచి వచ్చిన వందలాది మంది భక్తులు సేదతీరనున్నారు. సోమవారం ఉదయం శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శనం చేసుకొనున్నారు.



## బుడగజంగాల హాస్టలును తనిఖీ చేసిన ఎపిసియస్



**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవవార్త ప్రతినిధి**
నంద్యాల నందమూరినగర్‌లోని స్టార్‌సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న నేతాజీసుభాష్‌చంద్రబోస్ అవాసీయ విద్యాలయమును బుడగజంగాల సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.ప్రేమంత కుమార్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా హాస్టల్‌లోని విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. మగపిల్లలు, ఆడపిల్లలకు వేరువేరుగా వసతులు ఏర్పాటుచేయడాన్ని తనిఖీ చేశారు. ఆడపిల్లలకు ఆరు టాయిలెట్లు, ఆరు బాతురూములు, మగపిల్లలకు ఆరుటాయిలెట్లు, ఆరు బాతురూములు, వంటగది, ఎగ్జాస్ట్‌ఫ్యాన్, స్టోర్‌రూం, సిసి కెమెరాలు, పిల్లల గదులను పరిశీలించారు. అనంతరం ఆయన పిల్లల ద్వారా భోజనవసతులు, ఆరోగ్యం, విద్య తదితర సౌకర్యాలు బాగున్నాయా అన్నది అడిగి తెలుసుకున్నారు. బుడగజంగాలపిల్లల కొరకు సంస్థ నిర్వాహకులు ఆడపిల్లలు, మగపిల్లలకు వేరువేరుగా వసతులు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిర్వాహకులు పిల్లల కొరకు ఇంటఅద్దెలు, రవాణా సౌకర్యంలో భాగంగా వాహనాలు ఏర్పాటు చేశారని ప్రభుత్వం ఇందుకు ఏమి చెల్లించదని ఎపిసియస్ తెలియజేశారు. ఆయన వెంట ప్రత్యామ్నాయ పాఠశాలల కోఆర్డినేటర్ రఘురామిరెడ్డి, హాస్టల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నేడు నగరపాలకలో ప్రజా ఆర్జీల స్వీకరణ



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైన స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## పెచ్చెర్వులో రెడ్‌క్రాస్ వైద్యశిబిరం సందర్శన

**: నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి**



**ఆత్మకూరు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లే భక్తాదుల కోసం పెచ్చెర్వు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వైద్య శిబిరాన్ని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి పాదయాత్రికులకు వైద్య సేవలు అందించారు. శ్రీశైల శివసేవా సమితి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఆయన బృందం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి కర్నూలు, నంద్యాల జిల్లాల బ్రాంచ్‌లు సంయుక్త ఆద్వర్యంలో రెడ్ క్రాస్ వైద్య శిబిరానికి సహకరించడం జరిగింది. నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ దస్తగిరి, కర్నూలు మాజీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీశైల క్షేత్ర పరిధిలో నాలుగు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు, కృష్ణాపురం, పెచ్చెర్వు, కైలసద్వారం తదితర ప్రాంతాలలో భక్తుల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ట్రెజరర్ రఘునాద్, నాగేశ్వరరావు, కన్వీనర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్స్ ప్రాక్టీస్‌కు వెళ్లి వస్తానని చెప్పి.. అనంతలోకాలకు..!


**- వేగంగా దూసుకొస్తున్న లారీని తప్పించబోయి పడిపోయిన తండ్రి, కుమారుడు**
**- లారీ చక్రాల్ల కిందకు పడిపోయిన కుమారుడు**



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త;** అమ్మా మా పాఠశాలలో మంగళవారం ఫేయిర్‌వెల్ పార్టీ ఉంది. అందులో నేను డ్యాన్స్ బాగా చేస్తాను. ఇందుకోసం మా పాఠశాలలో డ్యాన్స్ ప్రాక్టీస్ ఉంది. నాన్నతో కలిసి వెళ్లి వస్తాను అని ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి ఆదిత్యనారాయణ(10) పాఠశాలకు చేరకముందే లారీ టైరు కింద పడి మృతిచెందిన ఘటన ఆదివారం ఆదోని పట్టణంలో చోటు చేసుకుంది. తండ్రి గురురాజ ముందే ఆ బాలుడు లారీ టైరు కింద పడి మృతిచెందడంతో ఆ తండ్రి తట్టుకోలేక ఒక్కసారిగా ది గ్ర్భాంతికి గురయ్యాడు. బాలుడి తండ్రి గురురాజ ట్రాఫిక్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ఎల్‌బీ స్ట్రీట్ వీధికి చెందిన గురురాజ, ప్రతిభ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సత్యనారాయణ 9వ తరగతి చదువుతున్నాడు. ద్వితీయ కుమారుడు ఆదిత్యనారాయణ(10) 5వ తరగతి చదువుతున్నాడు. గురురాజ మెడికల్ ఏజెన్సీ వృత్తి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఎమ్మిగనూరు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆదిత్యనారాయణ విద్యనభ్యసిస్తున్నాడు. అకాడమీ పూర్తి కావడంతో ఫెయిర్‌వల్ పార్టీ మంగళవారం యాజమాన్యం నిర్వహించనుంది. దీంతో ఆ పార్టీలో విద్యార్థులు డ్యాన్స్‌లు వేసి ఉల్లాసంగా, ఉత్సాహంగా అలరించేందుకు ప్రాక్టీస్ కోసం ఆదివారం పెట్టుకున్నారు. ఉదయం తండ్రి గురురాజతో పాటు ఆదిత్యనారాయణ బైకుపై పాఠశాలకు వెళ్తుండగా స్థానిక ఎమ్మిగనూరు రోడ్డులోని శ్రీ కృష్ణ దేవాలయం సమీపంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన లారీ ఆదోని వైపు వేగంగా దూసుకొచ్చింది. లారీని తప్పపంచబోయి బ ఐకు స్కిడ్ అయ్యి తండ్రి గురురాజ ఒకవైపు పడిపోగా, మరోవైపు విద్యార్థి ఆదిత్యనారాయణ లారీ టైరు కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. లారీని నిలబెట్టకుండా లారీతో పాటు డ్రైవర్ పరారయ్యాడు. ఈ ఘోర ప్రమాదం విషయం తెలుసుకున్న తల్లి ప్రమాద స్థలానికి చేరుకుని బోరుమని విలపించారు. ఆ ఘటనను చూసిన స్థానికులు కంటతడి పెట్టుకున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# శ్రీ గిరి క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ..!

**- కోరిన కోర్కెలు తీర్చే శ్రీపంచలింగేశ్వర్వుడు**
**- 26 నుండి శివరాత్రి ఉత్సవాలు**





**ఆస్పరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బిణిగేరి గ్రామ సమీపం కొండల్లోని శ్రీగిరి క్షేత్రంలో ఆధ్యాత్మిక..శోభగా మారింది. కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా శ్రీపంచలింగేశ్వరుడు వెలుగొందుతున్నారు. అయితే ఈ పంచలింగేశ్వరుడు మహిమలతో పాటు ఐశ్వర్యం, ఆరోగ్యం, జ్ఞానం, వెూక్షం, సంతానం కలిగించేవారని పూర్వపు పెద్దలు చెబుతున్నారు. శ్రీగిరి క్షేత్రంలో మూడున్నర అడుగుల ఎత్తులో నవగ్రహాలను ఎక్కడ లేని విధంగా సతీసమేతంగా వాహనాలపె ప్రత్యేక మంటపాలలో నిర్మించబడింది. ఈ నెల 26 నుండి 28వ తేదీ వరకు శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లుగా ఆలయ నిర్వాహకులు శ్రీనివాస నాయన, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ఉత్సవ వివరాలు ఇలా ఉన్నాయి. 26న ఉదయం ఆరు గంటలకు సహస్రగరిక పుష్ప సాహిత్య గణపతి హోమం, మధ్యాహ్నం రెండు గంటల నుండి శ్రీకామేశ్వరి పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు బిణిగేరి గ్రామంలో రామిరెడ్డి శరత్‌చంద్రారెడ్డి నుండి పల్లకిలో, భాజాభజంత్రీలు, నందికోలు, భూచక్రపు గొడుగులు, కంచుదివిటి, గడ స్థంభంతో గ్రామోత్సవంగా జరుపుకొని శ్రీగిరి క్షేత్రం చేరుకుంటుంది. రాత్రి 9గంటలకు శ్రీగోపి నరసింహ్మలు హార్మోనిస్టు విరుపాపురం వారి ఆధ్వర్యంలో పంచమాంకములు నాటక ప్రదర్శన, రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయమున శ్రీగిరి జ్యోతి దర్శన జరుగుతుందని. అనంతరం అభిషేకాలు నిర్వహిస్తారని తెలిపారు. 27న రాత్రి 1 గంటకు అభిషేకం, తెల్లవారుజామున 4గంటలకు గంగపూజ, గురుబిడ్డలకుకంకణాధారణ, ఉదయం ఆరు గంటలకు రుద్రహోమం, తొమ్మిది గంటలకు గొరవయ్యల పాలపూజ, 10.50కి మేషలగ్నం నందు కామేశ్వరి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, 12.30కి చిగిలి గ్రామానికి నాగలింగయ్య స్వామి వారిచే వీరభద్రస్వామి వేషాధారణ జరుగుతందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు భక్తులు గండా దీపం, మూడు గంటలకు అంబలిప్రసాదం అందిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు శివపార్వతి ఉత్వ విగ్రహాలతో స్వామి వారి పల్లకోత్సవం గంధంతో శ్రీగిరి ప్రదక్షణ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రాత్రి 8గంటలకు స్వామివార్ల ఉయ్యాలసేవ, 9గంటలకు గొల్ల లక్ష్మన్నయాదవ్ ఆధ్వర్యంలో పంచమాంకములు నాటక ప్రదర్శన, 28న ఉదయం అయిదు గంటలకు శ్రీపంచలింగేశ్వరస్వామికి అభిషేకం, మహాగణపతి, లలితాహోమం, తీర్థప్రసాదాలు, రాత్రి 9గంటలకు /కర్రెన్న గారి మాధవయ్యహార్మోనిస్తు చనుగొండ్ల వారి ఆధ్వర్యంలో పంచమాంకములు నాటక ప్రదర్శన, మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు గ్రామ చుట్టప్రక్కల ప్రజలే కాకుండా తెలంగాణ, కర్ణాటకల నుండి భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ మూడు రోజుల పాటు బిణిగేరి గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంటుంది. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీగిరి క్షేత్రాన్ని రంగురంగుల విధ్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## షార్ట్ సర్క్యూట్తో మద్యం దుకాణం దగ్ధం

**: రూ..40లక్షలు ఆస్థి నష్టం**



**పాణ్యం ఫిబ్రవరి 23, ప్రభాతవవార్త:** స్థానికంగా ఉన్న శ్రీ ఆద్య మద్యం దుకాణంలో ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు షార్ట్ సర్క్యూట్ జరిగింది రూ 40 లక్షలు ఆస్తి నష్టం వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు శనివారం యధావిధిగా రాత్రి పది గంటల వరకు దుకాణాన్ని నిర్వహించి మూసి వేయడం జరిగిందన్నారు అయితే ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు షార్ట్ సర్క్యూట్ జరగడంతో పెద్ద ఎత్తున మంటలు చిలరేగాయి అన్నారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి మంటలు ఆర్పి వేశారు ఎక్సైజ్ అధికారులు పాణ్యం సిఐఎస్ఐ వచ్చి సంఘటన స్థలం పరిశీలించారు

## కొత్తూరు అర్చకులు ఆధ్వర్యంలో అన్నదానం...

**పాణ్యం ఫిబ్రవరి 23, ప్రభాతవవార్త:** మండలంలోని కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పనిచేస్తున్న అర్చకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూజారి నారాయణ శర్మ తెలిపారు స్వామి సన్నిధిలో ఆలయ ప్రాంగణంలో ఆలయ అధికారి రామకృష్ణ వారి ఆధ్వర్యంలో లడ్డుతయారుచేసి స్వామివారికి సమర్పించి అనంతరం శ్రీశైలం వెళ్లే కాలినడకన భక్తులకు బయలు రూటి ఆంజనేయ స్వామి గుడి దగ్గర భక్తులకు ప్రసాదం ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం భక్త సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిన బీడీ బంకు.

**హోళగుంద ఫిబ్రవరి 23, ప్రభాతవవార్త:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో బోయ కామాక్షమ్మ భర్త బోయ మల్లయ్య నిర్వహిస్తున్న బీడీ బంకు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిందని బాధితులు వాపోయారు బంకులో ఉన్న దాదాపు రూ.50/వేల సామాగ్రిలు కాలిపోయినట్టు బాధితుడు తెలిపారు. బంకు కాలిపోవడంతో బాధితుడు కన్నీటిపర్యంతమయ్యాడు ప్రభుత్వం తమని ఆదుకోవాలని వారు పేర్కొన్నారు

# జలప్రదాత.. మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**- ప్రజల సౌకర్యార్థం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన బీసీ రాజారెడ్డి**
**- తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు**





**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** ప్రయాణికులు, వాహనదారులు, భక్తుల దాహార్తి తీర్చేందుకు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తూ బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి జలప్రదాతగా చరిత్రలో నిలుస్తున్నారు. ఇందులో భాగంగానే తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, కీ.శే. బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అదే విధంగా నంద్యాల–అమరావతి జాతీయ ప్రధాన రహదారిలో గల గాజులపల్లెకు నాలుగు కిలోమీటర్ల దూరంలో గల నలమల్ల కొండల అంచున భారీ ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీనికి దాదాపుగా రూ.28లక్షలు తమ సొంత నిధులు ఖర్చుచేసి వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు. బీసీ రాజారెడ్డి మాత్రం ఆదివారం నిరాడంబరంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. నేషనల్ హైవే 544 రహదారి వెంట నిత్యం వేలాది మంది ప్రయాణికులు, వాహనాలు తిరుగుతుండడంతో పాటు గిద్దలూరు, కంభం, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం వంటి సుదూర ప్రాంతాలకు ప్రజలు ప్రయాణిస్తుంటారు. దీంతో వారి సౌకర్యార్థం వారి దాహార్తి తీర్చాలనే ఆలోచనతో బీసీ రాజారెడ్డి గాజులపల్లెకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ప్రధాన రహదారి పక్కనే ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. దాదాపు అర్థ ఎకరా స్థలం కొనుగోలుచేసి విద్యుత్ సౌకర్యంలేకపోయిన ప్రత్యేకంగా కరెంట్ స్తంభాలు ఏర్పాటుచేసి విద్యుత్ లైన్ లాగించారు. రూ.28లక్షలు తమ సొంత నిధులతో అధునాతన పరికరాలతో భారీ ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు, వాహనదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతోపాటు సమీపంలోని సర్వ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు కూడా తాగునీటి సమస్య తీరింది. అదే విధంగా దాదాపు 11 సంవత్సరాల క్రితం బేతంచెర్ల మండలం గోర్లగుట్ట గుళాయిల వద్ద ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి నేటికి ప్రయాణికులకు, వాహనదారులకు దాహార్తి తీరుస్తున్నారు. అలాగే దాదాపు 10 సంవత్సరాల క్రితం బేతంచెర్ల మండలం ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో గల శ్రీ లక్ష్మీనరసింహమద్దిలేటి స్వామి క్షేత్రంలో భక్తులకు సౌకర్యార్థం ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం జాతీయ ప్రధాన రహదారి పక్కనే భారీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ ప్రారంభం సందర్భంగా బీసీ రాజారెడ్డి ప్రజలకు స్వయంగా అన్నదాన వితరణ గావించారు. గాజులపల్లె గ్రామ సమీపంలో ఉచిత మినరల్ కూలింగ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసినందుకు సదరు గ్రామస్థులు బీసీ రాజారెడ్డికి శాలువకప్పి భారీ గజమాలలతో సత్కరించారు. అలాగే ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో గల మద్దిలేటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సుదూర ప్రాంతాలైన తెలంగాణ, కర్ణాటక, బెంగుళూరు, ప్రొద్దుటూరు, కడప, నంద్యాల, కర్నూలు నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. అయితే ఇప్పుడు ఎండలు చాలా వరకు ఎక్కువగా ఉన్నందున ఒక వాటర్ బాటిల్ రూ.50లకు విక్రయిస్తున్నారు. బీసీ రాజారెడ్డి 2016లోనే ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు. దీంతో భక్తులు తమ దాహార్తిని తీర్చుకొని ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, తమ్మడపల్లె శివరామిరెడ్డి, రాజారెడ్డి వ్యక్తిగత కార్యదర్శి గోపాల్, శ్రీను, మధు, వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్, బీసీ కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.